# భగవంతుని చుట్టూ...

## పెళ్ళకూరు జయప్రద

మంచుతో తడిసిన గాలి, అడవి పూల పరిమళాలు, ఎత్తైన పర్వతాలు, క్రిందికి చూస్తే లోతైన లోయలు, చుట్టూ అరణ్యం, క్రింది పట్నాలతో అతి చిన్నగా కనిపించే యూనివర్సిటీ బిల్డింగ్స్, 'గోవిందా' శబ్దంతో మారుమోగే కొండ ప్రాంతం, కళ్ళ ముందు కదలిపోయే దృశ్యాలు-ఎన్ని సార్లు చూసినా, నిత్యనూతనంగా ఉండే తిరుమల. సప్తగిరుల చుట్టూ మెలికలు తిరుగుతూవెళుతున్న కారులోంచి ఆసక్తిగా తొంగి చూస్తూంది ద్వారకి.

తన జీవితంలో పాతిక సంవత్సరాలు గడచినా, అతి దగ్గరలో ఉన్నాకూడా ఆమెకు ఇదే తిరుపతి ప్రయాణం. రాజమండ్రి నుండి తన సహపాఠీ, స్నేహితురాలూ అయిన శారద, తన కుటుంబంతో తిరుపతివెళుతూ అయిదేళ్ళ తరవాత ద్వారకిని చూడాలనే ఆశతో నెల్లూరులో దిగింది. అయిదేళ్ళుగా కాలేజీలో పాఠాలు వల్లిస్తూ విసిగిపోయి, కాస్త రిలీఫ్ కొరకు ఎదురు చూస్తున్న సమయంలో స్నేహితురాలు రావడంతో చాలా హాయి అనిపించింది ద్వారకికి. శారదతోపాటు వచ్చిన వాళ్ళు అన్న, తమ్ముడు, అమ్మ, అమ్మమ్మ, నాన్నగారు ద్వారకికి పరిచితులే. వాళ్ళందరితో ఒకటి, రెండు రోజులు గడపాలని నిర్ణయించుకున్న ద్వారకి వాళ్ళతో బయలు దేరింది.

"అయితే, అమ్మాయ్, నెల్లూరులో ఉండి ఇంతవరకు నువ్వు వెంకటరమణుణ్ణి దర్శించుకోనే లేదా?"

కొన్ని నివ్వుగా శారద అమ్మమ్మ వర్ధనమ్మకు ఏడుకొండల శ్రీనివాసుని దర్శించాలనే కోరిక మహా బలంగా ఉంది. ఈ నాటికి విదేశాల నుండి తిరిగి వచ్చిన మనవడి పుణ్యమా అని ఆ ఆపద మొక్కులవాడిని చూడగలిగినందుకు, దాని మూలంగా స్వర్గంలో తన కింత జాగా దొరికినందుకు ఆ వృద్ధురాలికి చాలా సంబరంగా ఉంది. ఇంతటి మహత్తరమైన దేవుడి పాదాల ముందున్న ఈ పిల్ల ఆయనను చూడడానికీ, ఇంత పుణ్యజలం నెత్తిన చల్లుకోవడానికి రాలేదంటే ఆమెకు అమిత ఆశ్చర్యంగా ఉంది.

"లేదు, అమ్మమ్మా. ఆదేమి జాతకమో మొక్కుకుందామంటే ఇంతవరకు ఒక్క ఉపద్రవమైనా రాలేదు." సన్నగా నవ్వింది ద్వారకి.

"ఆదేమి అపభ్రంశపుమాటలలా, చెంప లేసుకో, అమ్మాయ్." అమ్మమ్మ గాభరాకి ముసిముసిగా నవ్వు వచ్చినా, పైకి బుద్ధిగా చెంప లేసుకుంది ద్వారకి.

ఏడు పర్వత శిఖరాలను చుట్టుకుంటూ వచ్చి ఆఖరి శిఖరపు అంచుమీద ఒక్క క్షణం ఆగింది కారు. ఎదురుగా ఉన్న దృశ్యం చూస్తూనే సర్వం మరిచి పోయింది ద్వారకి. రంగురంగుల బొమ్మరిల్లులా అక్కడక్కడ కాటేజీలు. ఒకపక్క పెద్ద సత్రం. నిర్మాణం మరో సత్రం. గుంపులుగుంపులుగా రకరకాలవాహనాల్లో దిగుతున్న జనం. తండోప తండాలుగా 'గోవిందా' నాదాలతో కాలిబాటన వచ్చే ప్రజానీకం. ఇంతమంది ప్రజలలో, ఇంత విశ్వాసాన్ని, ఇంతటి భక్తిభావాన్ని నింపుకున్న ఈ వెంకటేశ్వరుని మహిమ మరే దేవతా విగ్రహానికి లేని సౌభాగ్యం స్వంతం చేసుకున్న ఈ శ్రీహరి అదృష్టం ఎంత విశిష్టమైనది!

కారు దిగుతూనే తను ఊహించని స్వాగతానికి విస్తుపోయింది ద్వారకి. తను విన్నంతవరకు తిరుమలలో అష్ట కష్టాల పడాలనీ, నిలువ నీడ, త్రాగనీరా ఉండదనీ, ఎన్ని గంటలు క్యూలో నిలబడ్డా ఆ రోజుకి దర్శనమవుతుందనే నమ్మకం లేదనీ ఇంకా చాలా చాలా. . .

. శారద నాన్న నిరంజనరావుగారి స్నేహితుడు ఒకాయన తిరుమల దేవస్థానం ట్రస్టీమెంబరుగా ఉన్నారు. ఆయన పుణ్యమా అని మంచి కాటేజి, హోటల్ నుండి [illegible] లభించాయి. కానీ, తను ఇంతవరకు అనుభవం లేని కష్టాలలోని థ్రిల్ ను అనుభవించాలను కున్న ద్వారకికి అది నిరాశే అయింది. వీధి కుళాయిలో కాళ్ళు, చేతులు కడుక్కోవడం, తెచ్చుకున్న పులిహోర, ఫలహారాలు చెట్టుక్రింద కూర్చుని తినడం తరవాత క్యూలో నిలబడి నిముష నిముషానికీ జరుగుతూ కబుర్లు చెప్పుకోవడం, రకరకాల మనుష్యులు చెప్పుకునే ఊకదంపు కబుర్లు వినడం, చుట్టూ ఉన్న కోతులను ఊరిస్తూ కొబ్బరికాయలుతినడం... ఇంకా చాలా చాలా స్వేచ్ఛగా ఊహిస్తున్న ద్వారకి, కొన్ని ఫర్లాంగుల దూరమున్న క్యూని దాటేసి తమని గుడిలోకి త్రోసే సరికి పూర్తిగా నిరాశ పడిపోయింది.

గణగణమని గంట మోగింది.

"ఏమిటది?" కుతూహలంగా అడిగింది ద్వారకి.

"మన లాంటి వి. ఐ. పి. లు, మంత్రులు, సినిమా నటులు వచ్చినప్పుడు అక్కడ క్యూని ఆపేసి, మనల్ని పంపడానికి చిన్న సిగ్నల్ అది." చెబుతున్న విజయ్ వైపు తటాలున తిరిగింది ద్వారకి. ఆమె కళ్ళలో కనపడిన భావం అతనికి బోధ పడలేదు. గర్భగుడిలో ప్రవేశించ బోతున్నప్పుడు మరో జట్టు వచ్చి తమ ముందుగా కంపడం చూసి అడిగింది ద్వారకి.

"వీళ్ళెలా వచ్చారు?"

ఆమె ఆశ్చర్యానికి సన్నగా నవ్వాడు విజయ్.

"ఇది మరో పెద్ద రికమెండేషన్ లేకపోతే ఏ పట్టావాడిచేతి లోనో పడిన పది రూపాయల నోటు ఫలితమో అయ్యుంటుంది."



'అయితే దేవుడికికూడా దొంగదారులు చాలా ఉన్నాయన్నమాట. కైలాసానికి డైరెక్ట్ రూటన్న మాట ఇది.'

నోటి దాకా వచ్చిన మాటలు నోటిలోనే దాచేసింది ద్వారక. తనకు తెలుసు, వీళ్ళంతా పరిచయస్థులు. ఇప్పుడీ వాళ్ళు ఎరుగని ఒకటి మాటంటే వాళ్ళు సహించలేరు. ఆ సంపన్నులు నిరేశా ఉండి, ఇన్నాళ్ళు సౌభాగ్యాల నిచ్చి వాళ్ళు పెట్టిన విజయ్ భక్తితో మనసెత్తు భారం చెక్కు చెయ్యలేదు. శారద శనివారం ఉపవాసం. ఆమెకు శనివారమంటే ఎక్కువ భయం. ఆ రాత్రి హోటల్లో నుంచి కూడ తన కిష్టమైన దేవాలయం, తింటున్న వాళ్ళను, పండిన నాయుర్భాను తన వారాన్ని తప్పుకుంటూ, బయటనుండి తెప్పించుకున్న ఉప్మా తిని, మంచినీళ్ళు తాగి కంఠంకూడా ఎప్పుడూ శనివారాన్ని తప్పలేదామె! ఒక రకంగా శారదను మెచ్చుకోవాలి. ఎలాంటి జీవన సౌఖ్యం లేని వాళ్ళు శనివారం ఉపవాసం చెయ్యడంలో గొప్ప లేదు. తినాలని గాఢమైన కోరిక ఉండీ పాపం దేవుని పేరిట తన కోరికను ఎక్కువ చెడుతుందంటే, అది భక్తి కాని, భయంకాని, నిశ్చయంకాని, శ్లాఘించదగ్గదే. ఇవిపోతే, పెద్దవాళ్ళు... వాళ్ళ భక్తిని గురించి వర్ణించడానికి మాటలు చాలవు. చల్లటి గాలి తాకిడికి ఆమె ఊహల సరం తెగిపోయింది. ఎయిర్‌కూలర్ బాగా పని చేస్తూంది గర్భగుడిలో.

వెగిలే టెంకాయలు, వెలిగే హారతులు, వినిపించే మంత్రాల రణగొణ ధ్వని, రొప్పు, రొదా ఏదీ లేదు. ఉన్నట్లుంగా ఉన్న భగవంతుని ముందు నిలబడ్డ క్షణం సేపు నిశ్శబ్దంగా మనసులోనే ప్రార్థనలు నివేదించుకో వచ్చు.

గర్భగుడిలో ప్రవేశిస్తూనే, కోరికలకూ, పర్వావేదనలకూ, నివేదనలకూ అతీతమైన ప్రశాంతి, గుండెల నిండా భక్తి, చెయ్యెత్తి నమస్కరించాలని ఒకే ఒక్క భావం ఆమెను చుట్టు ముట్టి, అద్వితీయమైన పరవశంతో ముంచింది.

"భగవాన్!"

నీ వైభోగంలో ఎంత మహిమ ఉంది! నీకు పెట్టే ఖర్చులో ఎంత శాంతి ఉంది!

"జరగవమ్మా జరుగు. మెడబెట్టి గెంటించుకునేదాకా మీ రింతే."

ప్రగాఢమైన ప్రశాంతి నుండి ఎగిరిపడి తేరుకుంది ద్వారక. మనిషి మనస్తూ గడప దగ్గర సాష్టాంగ పడిన ఒక భక్తురాలిని కర్రతో దూరంగా నెట్టు తున్నాడు ఒక పూజారి. ఆమె ఒళ్ళంతా కర్పూరంలా కరిగిపోయింది. వెనక్కైనా తిరిగి చూడకుండా గబగబా వచ్చేసింది.

"మరి ఒక్క నిమిషమయినా నిలబడి చూడనీరు." గర్భగుడిలో నుంచి ఇవతల వచ్చాక నిష్ఠూరంగా అంది శారద.

"అంతకంటే గత్యంతరం లేదు, సిస్టర్. ఇంత క్యూ జరగాలంటే మరో మార్గం లేదు."

విజయ్ మామూలుగా నవ్వుతూ తన సహజ హాస్యధోరణిలో చెబుతూ అంది ద్వారక.

"అదే మంచిది, శారదా. లేకపోతే నీలాటి భక్తురాళ్ళంతా మొక్కే మొక్కులు, కోరే వరాలు వినలేక ఆకాశరాజు అల్లుడు చెవిటి వాడై పోగలడు."

"అయ్యో, అయ్యో, అవేం మాట లమ్మాయ్. అపరాధం, తల్లీ."

చెంప లేసుకుంటున్న పద్మావతమ్మను వారిస్తూ, "నేను అనగానే అంత మహిమ గల దేవుడు చెవిటివాడై పోతాడా, అమ్మమ్మా" అని ఏదో గుర్తు వచ్చి నట్టు నిరంజనంగారి వైపు తిరుగుతూ అంది.

"అయితే, బాబాయ్, ఇంత మంది కోర్కెలను, పరస్పర విరుద్ధమైన వాటిని తీర్చాలంటే పాపం, పద్మావతి విభుడు చిక్కుల్లో పడతాడే."

ఆయన ఆప్యాయంగా నవ్వి ఊరుకున్నాడు. విజయ్ అందుకున్నాడు:

"తప్పదు, ద్వారకీ. అంచాలు తీసుకున్నప్పుడు పరిష్కారం చూపించక తప్పదు. అంత బాధ్యత లేని వాడు కాదు మా స్వామి."

"మా స్వామా? మొక్కుకు మనుకున్నావేమిటి, విజయ్" అని నవ్వి వెంటనే గంభీరంగా మారిపోతూ అంది:

"ఒక్క విషయం నువ్వు మరిచి పోతున్నావు విజయ్, అంచా లివ్వలేనివాళ్ళు కూడా ఉంటారు. అది నువ్వు ఒప్పుకోవాలి."

"ఆయన ఒట్టి సంతోషి, ద్వారకీ. ఆయన మొక్కులవాడికి కనీసం నీలాలు చాలు."

నవ్వుక నవ్వింది ద్వారక.

"అయితే ఆయన వచ్చిన వాడు మొక్కు కుంటే కాని ఆ విషయం ఆయన చెవి దాకా వెళ్ళదా? విజయ్, అంత దయగల వాడు తన భక్తులకు ఆపదలు రాకుండా చేస్తే సరిపోలా?" అని ఆగింది.

"అవునులే. మనుష్యుల తత్వాలు అలాంటివే. ఆపదలు రాకపోతే మనకు దేవుడే గుర్తు రాడు."

"ఆయన మహిమను అనుమానించకు, తల్లీ. ఇంటింట ప్రత్యక్ష నిదర్శనా లున్నాయి." అంతవరకు మౌనంగా ఉన్న రావుగారు ఉండబట్టలేక అన్నారు.

"లేదు, బాబాయ్, ఆయన శక్తిని అంచనా వేయడానికి నే నెంతటిదాన్ని!" పెదవులమీద చిరునవ్వుఉన్నా, మాటల్లో వెండుతనం తొణికించడం చూసిన శారద ఆమెను ఉత్తేజపరిచే ఉద్దేశంతో మాట మార్చింది.

"హాయ్ గుడ్డిపిల్లా, జాగ్రత్త. నీ కళ్ళజోడు కోతెత్తుకు పోగలదు."

* * *

"అమ్మో, వెయ్యి రూపాయిలే! నా కిచ్చెయ్, బాబాయ్, మా స్వామి పేరు చెప్పుకుని నాలుగు పట్టుచీరలు కొనుక్కుంటాను."

గుడి చుట్టూ ప్రదక్షిణం చేసి వచ్చి, వెయ్యేత్తు హుండీ ఎదురుగా నిలబడి నోట్లు లెక్క పెడుతున్న నిరంజనరావు దగ్గర చేరి వ్యవహారం వెయ్యసాగింది ద్వారక.

"నీకు నేను కొనిస్తా లేమ్మా."

"అవు, అది కాదు, బాబాయ్. అంత డబ్బు. ఆ గంగాళంలో పడేస్తుంటే, నాకు ప్రాణం ఒప్పడం లేదు, బాబాయ్."

"అలా అనుకోవడం దోషమమ్మా. అది మొక్కుబడి డబ్బు. శారద చిన్న పిల్లగా ఉన్నప్పుడు పెద్ద జబ్బు చేసింది. అప్పుడు మీ పిన్ని మొక్కుకుంది."

"అయితే, ఇంతవరకు ఆ మొక్కుబడి తీర్చకపోతే మీ దేవుడికి కోపం రాదా, బాబాయ్."


"జీవితంలో ఎప్పుడయినా చెల్లించ వచ్చంటారు." నవ్వా రాయన.

"ఆ భలే ఐడియా, బాబాయ్. దేవుడు నోరు లేనివాడు కాబట్టి సరిపోయింది. లేకపోతే వడ్డీతో సహా ఇంకో వెయ్యి రాబట్టుకునేవాడు." గలగల నవ్వింది ద్వారక.

శారద అందుకుంది: "అయ్యో! గట్టిగా అనకే, తల్లీ, దేవుడు వినగలడు. తరవాత కొత్త రెగ్యులేషన్స్ అంటూ రూల్సు మార్చేయగలడు."

వీళ్ళ సంభాషణని హాసంగా, శ్రద్ధగా వింటున్న విజయ్ రావుగారి వైపు తిరుగుతూ అన్నాడు:

"రూలంటే గుర్తొచ్చింది, నాన్నారూ! మీరు మొక్కుకున్న డబ్బు ఎవ్వరికైనా పంచి పెట్టవచ్చు. దారి ఖర్చులకుకూడా వాడుకోవచ్చు. తిరిగి తీసుకెళ్ళకుండా ఆయన హుండీలో ఒక్క పైసా వేసినా చాలు."




క్యారట్లు తినడం వలన నేత్ర-దృష్టి చక్కగా వుండును.

హెల్త్ క్విజ్
NO. 53
గ్లూకోవిటా గ్లూకోజ్-D పౌడర్

స్త్రీ-పురుషులలో నాల్గవ శాతము వ్యక్తులు రంగుల వ్యత్యాసము గుర్తించలేని దృష్టి-లోపమునకు గురి అవుతారు.

నేత్ర-దృష్టి




(A)

© RANG REKHA FEATURES PVT. LTD., 1977.



(B)



(C)

మాకు చేరిన మొదటి సరియైన జవాబులు గల 10 ఎంట్రీలకు 100 గ్రాముల 'గ్లూకోవిటా గ్లూకోజ్' ప్యాకెట్లు పారితోషకముగా పంపబడును.

హెల్త్ క్విజ్ నం. 50 లో 'ఎ' తప్పు. మూర్ఛ రోగమునకు మానసిక బలహీనతకు సంబంధము లేదు. కాని దీని ద్వారా మెదడుకు హాని కలిగినదని సూచింపబడును. తలకు గాయం తగలడం వల్ల కాని, ఇన్ఫెక్షన్ వల్లగాని, మరే ఇతర కారణము వల్లగాని మెదడుకు హాని సంభవించవచ్చును.

డా. సి.ఆర్. ప్రభు

నవజాత శిశువులకు తప్పనిసరిగా దూరదృష్టి వుండును. శిశువు తనకు దగ్గరలో వున్న వస్తువులను చూడలేదు.

ఇందులో పేర్కొనబడిన మూడు విషయాలలో ఒకటి తప్పు కావచ్చు. తప్పయినచో సరియైన జవాబు వ్రాసి ఈ కూపన్‌ని పూర్తి చేసి, ఈరోజే క్రింది అడ్రసుకు పంపండి.

అన్ని కరెక్ట్/స్టేట్‌మెంట్ A / B / C * తప్పు.

సరియైన జవాబు జతపరచబడినది.

* తప్పయినది కొట్టివేయండి.

Health Quiz/హెల్త్ క్విజ్ No. 53 A.P.
Post Box No. 7004
Bombay-400 028.

పూర్తి పేరు ............................................

చిరునామా ............................................

............................................

హెల్త్ క్విజ్ నంబరు 52 లో ప్రశ్నలకు జవాబులు హెల్త్ క్విజ్ నంబరు 54 తోబాటు ప్రచురించగలము


"శభాష్. దేముడంటే అలా ఉండాలి. సప్తగిరి చక్రవర్తి మంచి లిబరల్ పర్సనాలిటీ లాగుందే" అని హుండీలో డబ్బు వేయడానికి ఒక్కఅడుగు ముందుకేసిన రావుగారిని ఆపుతూ మరలా అంది:

"విజయ్ చెప్పింది చాలా చక్కగా ఉంది, బాబాయ్. ఆ డబ్బు తలా కాస్త కొండ మీద బిచ్చగాళ్ళకు పంచి పెట్టేయండి. మీ పేరు చెప్పుకుని, జీవితంలో తీరకుండా మిగిలిపోయిన కోర్కెలేమయినా ఉంటే తీర్చుకుంటారు, పాపం."

ఆయన నవ్వుతూనే తల అడ్డంగా త్రిప్పారు.

"లేదమ్మా, మీ పిన్ని హుండీలో వేస్తాననే మొక్కుకుంది."

"దేవుడు ఏమనుకోడులే, బాబాయ్. అంతగా అయితే భగవంతుని కోర్టులో మీ తరఫున నేను వకాల్తా పుచ్చుకుంటాను."

"దేవుడి డబ్బైనా దుర్వినియోగం కావడం లేదు కదమ్మా. ఆ శ్రీనివాసుని ఆస్తి లేకపోతే తిరుపతిలో యూనివర్సిటీ వెలిసేదా?"

"అవుననుకో, బాబాయ్. అందరూ అంతో ఇంతో తినగా మిగిలిన డబ్బుతో మంచి పనులు చేస్తున్నారు. నేనూ ఒప్పుకుంటాను. కానీ బ్లాక్ మనీ లక్షలు లక్షలు ఆయన డిపాజిట్లో రాలుతున్నప్పుడు కష్టార్జితమైన వెయ్యిరూపాయలు ఆయన జమ పుస్తకంలో ఏ మూల ఇరుక్కుపోతాయో. . . లేదు, బాబాయ్. అన్యాయంగా వెయ్యి రూపాయలు వృథా చెయ్యద్దు మీరు."

హుండీ చుట్టూ జనం క్షణక్షణానికి పెరిగిపోతున్నారు. ఇక తప్పించుకోవడానికి వీలు లేకపోయిందాయనకు. అప్పటికి ఉన్న అనుమానం బయట పెట్టారు.

"నా స్నేహితుడొకాయన ఇలాగే మొక్కుకుని, వాళ్ళ మాటలు, వీళ్ళ మాటలు విని తలా కాస్త పంచి, మిగిలిందేదో వేసి ఇంటికి తిరిగొచ్చేసరికి పెళ్ళి కెదిగిన కొడుకు కారు ఏక్సిడెంట్‌లో పోయాడు."

ఉలిక్కిపడింది ద్వారక.

"ఛీ...ఛీ...భగవంతుణ్ణి మరీ అంత కర్కోటకుడుగా చిత్రించకండి, బాబాయ్. భగవంతుడు దీనులకు అభయహస్తమిచ్చే సౌజన్యమూర్తి కావాలి కానీ, తన కివ్వాల్సినబాకీ తీర్చలేదని నిండు ప్రాణాన్ని బలి తీసుకునేంత స్వార్థపరుడా? అదే నిజమయితే అలాంటి భగవంతుడికి రెండు చేతులెత్తి నమస్కరించడానికి సిగ్గుపడాలి."

ఆమె ఆవేశాన్ని మధ్యలోనే ఆపుతూ అన్నారాయన:

"ఏదో లేమ్మా మన మనస్సులు లెక్కలేనన్ని అనుమానాలతో, పిరికిగా ఆలోచిస్తుంటాయి. అన్నిటినీ ఆయన కెందుకు లేమ్మా ఆపాదించడం? ఏదో ఎవరి భయాలు వాళ్ళ కుంటాయి."

నిట్టూర్చింది ద్వారక. "మనకి దేవుడి మీద భక్తికంటే భయం ఎక్కువనిపిస్తుంది, బాబాయ్."

ఆయన చాలా సేపు మౌనంగా ఉండిపోయారు. ఆ పిల్ల యనాలిసిస్‌లో కొంత నిజమున్నట్టు ఆయనకీ అనిపిస్తుంది.

అంతవరకు ఒక ప్రక్కగా కూర్చుని అలసట తీర్చుకుంటున్న పర్వతమ్మ రావడంతో టాపిక్ పుణ్యతీర్థాల లోకి మళ్ళింది. ఈ మధ్యలో వెయ్యి రూపా

యలు హుండీలో వేసి వచ్చారాయన ఈ మా రాయనకు అడ్డు పడలేదు ద్వారకి.

*    *    *

"అరె, పెద్దమ్మా, నువ్వెప్పుడొచ్చావు? తిరిగ్గా స్తంభాల మేడలో కొచ్చి కూర్చుని ప్రసాదం తింటున్న ద్వారకి తన వెనగ్గా పెద్దగా వినవచ్చిన శబ్దానికి వెనక్కు తిరిగింది. చంకలో చంటాడితో ఒక యువతి ఒక నడి వయస్కురాలికి ఎదురు పడుస్తూ పలకరిస్తూంది ఆనందంగా. పట్టుచీర గాలిలో రెపరెప లాడుతూంది.

"అదేంటి, పెద్దమ్మా. బొట్టిగా కమ్మలయినా పెట్టుకోకుండా వచ్చావు?"

"ఇప్పుడే నిలువుదోపిడీ ఇచ్చి వస్తున్నానే, పంకజం."

"అయ్యో. చంటిదానికి విరేచనాలయి నప్పుడు మొక్కుకున్నదేనా? అయినా పెద్దమ్మా, ఏ తోమాలసేవో, ఉయ్యాల సేవో మొక్కు కోకపోయావటే?"

ద్వారకితోపాటు వింటున్న అందరికి ఆ సంభాషణ చాలా ఆసక్తికరంగా ఉంది.

"పోనీ తలా ఒకసగమిచ్చ లేక పోయావా, పెద్దమ్మా. ఏ ఉంగరమో మిగిలింది హుండీలో వేస్తే పోయేదిగా!" పెద్దమ్మ కళ్ళింత చేసుకుంది.

"ఏమిటేమిటే? అలాకూడా ఇవ్వచ్చా? అయ్యో! అయ్యో! కాసింత ముందయినా చెప్పావు కాదే పంకజం. మా కమలక్క, అనసూయక్క, అలివేలుతో పాటు నీకూ ఒకటి ఇద్దును గదా!"

ఈ విషయం తన కెవరూ చెప్పక తనని ఇంత నష్టంలో ముంచినందుకు పెద్దమ్మ బాధ పడుతుంటే, కాస్త ముందుగా చెప్పుంటే తనకీ అంతో ఇంతో ముట్టేఉండేదని పంకజం వాపోతూంది. ప్రసాదాలు భోజనం చేయడం అయ్యాక లేస్తుంటే శారద అమ్మను ఎవరో పలకరించారు.

"నువ్వా, సత్యా, ఎప్పుడొచ్చారు? శోభకు నీలా లివ్వడానికి తీసుకొచ్చావా?"

"లేదు ఆంటీ. అప్పుడెప్పుడో దిక్కులేక మా అమ్మ మొక్కేసింది. చూస్తూ చూస్తూ పెళ్ళి కెదిగొస్తున్న పిల్ల బారెడు జడ ఎలా ఇవ్వను—చెప్పు? లవరా ఫంగా ఓ నూట పదహార్లు హుండీలో వేసి బదులుకత్తిరింపులిప్పించి వస్తున్నాను."

సత్య, శారద అమ్మతోపాటు ధ్వజ స్తంభం దాటుకుని, అంతా కొంకాయ నీళ్ళ చితపతలో జాగ్రత్తగా నడుస్తున్నారు. రహస్యంగా అంది ద్వారకి:

"మొత్తానికి దేవుడు భక్తులకు మంచి చాయిస్ ఇచ్చాడే, శారదా."

"ఉష్." వారించింది శారద.

"మా పాపాలకి దేవుడు తినేస్తాడని భయం" అని నవ్వాడు విజయ్.

*    *    *

"చిన్న గుడికి రాకపోతివే ఈ రోజు బయలుదేరుతున్నావేం?

"భలే దానివే. మొక్కుబడి గుండివ్వ కుండా గుడిలో కెవరయినా వస్తారేంటి చిన్నక్కా?" ద్వారకి అమాయకత్వానికి పన్నెండేళ్ళ ప్రసాద్‌కు ఆశ్చర్యంగా ఉంది.

కల్యాణకట్ట కళ్ళ కింపుగా, చూడ ముచ్చటగా ఉంది. పెరిగిన గడ్డాలు, పెంచుకున్న జుట్లు, నిడుపాటి జడలు మొదటి స్టేజిలయితే, అర్ధపింగళాలు, పసిపిల్లల ఏడుపులు, మధ్యస్టేజిలయితే, నిగనిగ లాడే గుండ్లు, మూలనున్న నీలాల గుట్టలు ఆఖరి స్టేజి. కల్యాణకట్ట దాటాక ప్రసాద్ నున్నటి గుండును చూస్తూ అంది ద్వారకి:

"టిక్కెట్టు కొన్నావు కదా—మరలా రెండు రూపాయ లెందు కిచ్చావు చిన్నా?"

"భలే దానివే చిన్నక్కా. ఆ ముడుపు చెల్లించకపోతే ఈ పరకు నా గుండు నిండా ఎర్రటి ముగ్గు లుండేవి" అని పకపక నవ్వాడు.

బంగారు తొడుగుతో మెరిసిపోయే దిగుడు మెట్లతో అందంగా మెరిసిపోయే కోనేరు, అందులో పావనమైన భక్తిభావంతో పులకితమైన స్వచ్ఛమైన నీరు—ద్వారకి మనసులో మనోహరంగా ఊహిస్తున్న బంగారు కోనేరు కళ్ళెదుట కనిపించగానే ఒక్క క్షణం స్తంభించి తేరుకుంది.

"చిన్నక్కా, చల్లుకో. చల్లుకో. తిరుప తోడకం, తిరుపతోడకం." నున్నటి గుండుతో గబగబ పైకి వచ్చి తలా కాస్త చల్లేశాడు ప్రసాద్. తలపై పడిన తడిని కంపరంగా తుడుచుకుని చుట్టూ కలియచూచింది. పాచి పట్టిన గోడలు, మురికి అల్లుకపోయిన మెట్లు, దాని చుట్టూ విచ్చలవిడిగా కాలకృత్యాలు తీర్చుకుంటున్న జనం, వాళ్ళ మధ్యగా ప్రగాఢమైన భక్తితో శిరస్సు దాకా మునిగిపోయి, ఆదే నీటిని నోటినిండా తీసుకుని ప్రక్షాళనం చేసుకుని పునీతమై పోయినట్లు భావిస్తున్న భక్తులు—ద్వారకి శరీరంలోని రోమం రోమం అస హ్యంతో జలదరించిపోయింది.

"చిన్నక్కా, పది పైసలు నా నామా లెట్టున్నాయి?" అంటూ ఉషారుగా వచ్చి

★

పునర్యవ్వనం

మనిషి జీవితకాలంలో
మరొకమారు పసివాడు
కాగలడు గానీ, పునర్
యవ్వనుడు కాలేడు.

—అన్నాజెనిస్

★

ప్రసాద్ తనని కుదిపేవరకు ఈ లోకంలో లేకపోయింది ద్వారకి.

*    *    *

శంఖుమిట్ట కాలనీలో కాటేజికారిడార్ తాలూకు పిట్టగోడ మీద కూర్చుని చదువుకుంటున్న పుస్తకంలో నుండి విసుగ్గా తలెత్తింది ద్వారకి. ఎదురు గుండా అంత ఎత్తులో రంగు బల్బులతో వజ్రాలలా మెరుస్తున్న శంఖు, చక్రం. మధ్యలో వెంకటేశుని నామాలు దివ్య సుందరంగా, అద్భుతంగా ఉన్నాయి. క్షణ కాలం మెరుపులా మనసును పారవశ్యం చుట్టు ముట్టింది. క్షణాలు గడిచేకొద్దీ ఆ పారవశ్యం వెనుక వెలితి, ఎక్కడో ఆ వెలితి తనని పుట్టినటి నుండీ మానసికంగా బలహీనురాల్ని చేస్తున్న ఆ వెలితి ఎక్కడుంది?

అనుకోకుండా ఈ నాడు దివ్య మంగళ స్వరూపుని దర్శనం కలిగింది. దోవ పొడుగునా రమ్యసుందర ప్రకృతిని చూడగలిగింది ఇప్పుడే. చంద్రగిరి మెట్లకు దగ్గరగా దేవుని పేరిట పెంచబడిన తోటా, ఆ తోట నిండా విరిసిన రోజా పుష్పాలూ తనని పరవశంలో ముంచాయి. ఇకపోతే, తనీ నాడు కలసి ప్రయాణం చేసిన మనుషులు పూర్తిగా పరిచితులు కాకపోయినా, అపరిచితులేం కాదు. పిన్ని హితురాలూ, స్నేహితురాలూ అయిన శారద, సహృదయుడూ, స్నేహపాత్రుడూ బాధ్యత నెరిగిన యువకుడూ అయిన విజయ్, చిన్నక్కా అని వరస కలిపి ఆప్యాయంగా పిలిచే ప్రసాద్, తనని ఆప్యాయంగా చూస్తున్న అమ్మ, అమ్మమ్మ, బాబాయ్-పిన్నీలు వీళ్ళెవరి వల్లా తన మనసులో వెలితి కలిగే అవకాశం లేదు. పోతే, మానసికంగా తను పొందలేని దేమీ లేదు. వీళ్ళు పొందుతున్న ఆనందాన్ని చూసి ఈర్ష్య పడడానికి అయితే... అయితే, ఈ వెలితి, ఈ అసంతృప్తి, ఈ అశాంతి, వీటి స్వరూపం నాలో ఎందుకు ముద్రవేసుకుంది? చాలా అపురూపంగా, అందమైన స్మృతిచిహ్నంగా దాచుకోవాలను కున్న ఈ ప్రయాణంలో ఈ అపశ్రుతి ఎక్కడుంది?" విచారంగా చూస్తూ మరల్చుకున్న ఆమెకు ఎదురుగుండా కుర్చీలో కూర్చొని తననే తదేకంగా, పరిశీలనగా చూస్తున్న విజయ్ లోతైన చూపులు దర్శనమిచ్చాయి.

ఆమెకు అంతరాంతరాల్లో, తనవెలితికి కారణం ఎక్కడో కొద్ది కొద్దిగా గ్రహింపు కొస్తూంది. కాని దానితాలూకు సమగ్ర స్వరూపాన్ని సంపూర్ణంగా తెలుసు కోవడానికి గజిబిజిగా ఉన్న ఆమె మేధ చాలడం లేదు. దానిని అన్వేషిస్తే కాని, ఆమెకు ఈ అవస్థ నుండి విముక్తి కలిగేట్టు లేదు. అలాటి దశలో విజయ్ చూపులు ఆమెకుకొంత ఆధారమిచ్చాయి.

కుర్చీలో నుండి లేచి రెండడుగులు ముందుకు వేసి—"ఏ కేమయింది—అలా ఉన్నావు?" అని అడిగిన విజయ్‌తో ఎలాటి సంకోచం లేకుండా చెప్పింది ద్వారకి:

"నా కీ రోజెందుకో చాలా విచారంగా ఉంది విజయ్."

ఆమెకు జవాబు విజయ్ చెప్పలేదు కాని, అక్కడే కూర్చుని చిక్కుడుకాయలు వలుస్తున్న వర్ధనమ్మ అందుకుంది చటుక్కున:

"అదేమి టమ్మడూ, ఈరోజు కంటే పుణ్యదినం మరొక టుంటుందా? వసేస్క రుడి పాదాల ముందు కూర్చుని అలాట మాట అనచ్చా?"

ఆ కాటేజీ మధ్యగా విశాలమైన రోడ్డు వెంబడి నడిచిపోతున్న అందమైన జంట అమ్మమ్మ మాటలకు ఇటు తిరిగి, వెంటనే తల తిప్పుకుని చెయ్యీ చెయ్యీ పట్టుకుని వెళ్ళిపోయారు.

"భగవంతుణ్ణి మనం నమ్మాలే కాని, ఎక్కడ లేడు, అమ్మమ్మా?"

"అదేమిటే, అమ్మాయ్, అదో దారి, ఇదో దారి, ఆ శంఖు చూడు, ఆ చక్రం చూడు కళ్ళు పావనమయి పోయా యంటే నమ్ము."

"నిజమే. ఆ దివ్యమంగళ స్వరూపాన్ని ఆ వైభవాన్ని చూస్తుంటే తనకీ ఒళ్ళంతా జలదరించి, ఒక లాటి అను భూతి నొందిన మాట వాస్తవమే కాని . . . కానీ తనలోని వెలితి ఈ వెలితి. . ."




తోపలమండి మునలమ్మకు పిలుపు రావడంతో, ఆమెకు జవాబు చెప్పే క్లిష్ట పరిస్థితి నుండి తప్పించుకుంది ద్వారకి. అంతవరకు ఆమె ముఖంలో తారాడుతున్న విస్మయమూ, వేదనా పూరితమూ, అశాంతిమయమూ అయిన భావాలను గమనిస్తున్న విజయ్ కంఠం సవరించుకుని సానుభూతిగా అన్నాడు:

"లాభం లేదు, ద్వారకీ. నువ్వు మరీ అంత సెన్సిటివ్‌గా ఉండకూడదు. సంఘంలో జరిగే అన్ని మోసాలతోపాటు ఇదీ ఒకటని సరిపెట్టుకోవాలి. భగవంతుణ్ణి చూడడమే మన ధ్యేయంగా పెట్టుకోవాలి కాని, మన మనస్సును పరిసరాల మీదకు వదిలేస్తే మిగిలేది నిజానికి పరిష్కారం దొరకని సమస్యే అవుతుంది."

అతను అలా చెప్తున్నప్పుడు ఆమెకు గుడి దగ్గర తాను చెప్పకుండానే చెప్పులు జాగ్రత్త చేశానని తగవు లాడి రూపాయి ఇవ్వందే కాళ్ళు వదలని ముక్కుపచ్చలారని పసివాళ్ళ మోసపు ప్రథమ సోపానం, గుడి మెట్ల వద్దన్నా వినకుండా నాలుగు గజాల దూరం మూటకేను మోసి రూపాయిన్నరకు డిమాండ్ చేస్తున్న కూలీలు. కళ్యాణకట్టలో తన వైపు దైన్యాన్ని చూపి అదనంగా కొన్ని రూపాయలు మూట కట్టుకుంటున్న వాడూ, ప్రక్క వాడి జేబులో మాయమయిపోయిన పర్సూ, కొబ్బరికాయ దగ్గర నుండి వరాలదాకా జరుగుతున్న బేరాలతేడాలు, ఇంకా కళ్ళున్న గుడ్డి వాళ్ళూ, కాళ్ళున్న కుంటివాళ్ళూ చేస్తున్న వ్యాపారాలు ఆమె మస్తిష్కంలో మెదలాడి, ఆమె కనుపాపలు అసహనంగా చలించాయి.

"కాదు విజయ్ ఇన్నీ భక్తి పేరిట ఈ పావనమైన కొండమీద జరుగుతున్న మోసాలు... మరెక్కడా కాదు భగవంతుని పాదాల ముందు భక్తులు ఎదుర్కొంటున్న దోపిడీలు. ఉహూ. . . ప్రతి చోట జరిగే మోసాల లాగ అంగీకరించడానికి నా మనస్సు వ్యతిరేకిస్తుంది. . ." ఆగింది ద్వారకి.

విజయ్ మాట్లాడలేదు. ఆమె మానసిక అవస్థ అర్థమయినట్టు చూస్తున్నాడు.

"నాకీ క్షణంలో భగవంతుని ఉనికి మీదే నమ్మకం పోతోంది, విజయ్. ఆయన భక్తిలో సత్యమే ఉంటే ఆయన కొరకు కొన్ని వందల మైళ్ళు వెనక్కి నెట్టి ముందుకొస్తున్న భక్తులకు, రకరకాల శ్రమల కోర్చి ఆయన పాదాల దర్శనం కొరకు ప్రాకులాడుతున్న భక్తులకు ఆయన ఇచ్చే స్వాగతమా ఇది? ఆయన పాదధూళితో పావనమైన ఈ పవిత్రమైన శిఖరం మీద జరగాల్సిన అన్యాయాలా ఇవి? ఇంతమంది ప్రజలలో తన ఉనికి మీద నమ్మకం కలిగించిన ఈ దేవుని చుట్టూ ఉన్న నాలుగు గజాల స్థలంలో కూడా అన్యాయాలేనా? ఆవె"

ఆవేశం ఆమెకు ఆయాసా స్పందించింది.

"ప్రశాంతంగా, నిర్భీతిగా నాలుగు క్షణాలు గడపడానికి భగవంతుని చుట్టూ నాలుగు గజాల చోటైనా దొరుకుతుందనుకున్నాను. . ." అతను సానుభూతిగా ఆమె వైపు చూస్తున్నాడు.

"ఇంకొకటి, విజయ్. ఈ పుస్తకం చదివి చూడు. దీనిని పూర్తిగా చదివితే అతి సామాన్యుడైన మానవుడికి లేని మహా శక్తుల్ని అంటగట్టి, భగవంతుడని అన్యాయంగా మనమే గద్దె నెక్కించామేమో అనిపిస్తుంది. ఆ భావం కలగగానే పుస్తకం మూసేసి కూర్చున్నాను. లేకపోతే విష్ణుమూర్తి లక్ష్మీదేవిని వెతుక్కుంటూ కొండలెక్కుట నెత్తురు కారుకుంటూ రావడమేమిటి? తన ఆవు ఎవరికో పాలు ఇస్తుందనే కోపంతో గొల్లవాడు ఆవును కొట్టబోతే, ఆ గొల్లవాడిని అన్యాయంగా విష్ణువు శపించడమేమిటి? వాడేం పాపం చేశాడు? ఆకాశరాజు పుత్రిక కోసం సామాన్య మానవుడిలా ఆ విరహ మేమిటి? తనని కొల్చిన వాడికి మోక్షప్రాప్తి లేకపోతే నరక ప్రాప్తి, వాడెంత సద్గుణుడైనా సరే! ఛీ-ఛీ! చాలా చీప్‌గా ఉన్నాయి ఈ పుస్తకాలు."

ఒక చల్లటి పిల్ల తెమ్మెర పత్లెం వాసన మోసుకుంటూ వాళ్ళమీద వెళ్ళిపోయింది.

"ద్వారకీ, అవన్నీ ఏవేవో కట్టు కథలు. నీవు నమ్మకు. భగవంతుడనే పేరుమీద మనల్ని నడిపించే శక్తి ఏదో ఉందని మాత్రం విశ్వసించు. పాప భీతి వల్లనైతే నేమి,? స్వార్థ వాంఛల వల్లనైతే నేమి అవినీతి నుండి వెనక్కి వెళ్ళడానికి ఆయుధమైన దైవ శక్తి వల్ల చేతులు జోడించు."

భగవంతుని మీద నమ్మకంతో ఒక ప్రక్క, ఆయన చుట్టూ జరుగుతున్న మోసాల మీద జుగుప్సతో ఒక ప్రక్క చలించిపోయి చెబుతున్న అతని జవాబు ద్వారకికి కొంత ఉపశాంతి నిచ్చింది.

* * *

ఆ మర్నాడు తిరిగి వెళ్తూ అనుకుంది ద్వారకి:

'ఈ ప్రయాణం చెయ్యకుండా ఉండాల్సింది. నా అందమైన కల చెరిగిపోయేది కాదు.'

*